బీహార్ ఎన్‌డీఏలో ముసలం!

- నితీశ్‌కి పోటీగా సీఎం సీటుపై చిరాగ్ కన్ను
- బలం పెంచుకునేందుకు బీజేపీ కసరత్తు
- ఎన్నికల ముంగిట కీలక పరిణామాలు

చిరాగ్‌కు స్వాగతం చెప్పేందుకు బీహార్ సిద్ధంగా ఉంది.. అంటూ పాట్నాలో ఏర్పాటు చేసిన బ్యానర్‌లు

న్యూఢిల్లీ, మే 28: మరి కొన్ని నెలల్లో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్(ఎన్‌డీఏ)లో లుకలుకలు ప్రారంభమయ్యాయా? గత వారం జరిగిన కొన్ని ఆసక్తికర పరిణామాలు ఈ ఊహాగా నాలకు బలాన్నిస్తున్నాయి. పట్టాభిషేకానికి బీహార్ సిద్ధంగా ఉంది..చిరాగ్‌కు స్వాగతం చెప్పేందుకు బీహార్ సిద్ధంగా ఉంది అంటూ లోక్ జనశక్తి పార్టీ(రాం విలాస్) అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ఫొటోలతో బీహార్ రాజధాని పాట్నా నగరమంతా వెలసిన పోస్టర్లు, హోర్డింగులు కలకలం సృష్టించాయి. చిరాగ్ పాశ్వాన్‌కు సంబంధించి ఎన్‌డీఏలో ఇప్పటికే సాగుతున్న వదంతులకు ఈ పోస్టర్లు కొత్త బలాన్ని అందచేశాయి. అయితే వెంటనే ఈ పోస్టర్లు, హోర్డింగులను పార్టీ నాయకత్వం తొలగించింది. మే 19న చిరాగ్ స్వయంగా రంగంలోకి దిగి వచ్చే ఎన్నికల్లో కూడా ఎన్‌డీఏ ముఖ్యమంత్రి అభ్యర్థిగా నితీశ్ కుమార్ ఉంటారని, ప్రస్తుతానికి బీహార్‌లో ముఖ్యమంత్రి పదవి ఖాళీగా లేదని వివరణ ఇచ్చారు. బీహార్ రాజకీయాల్లోకి రావాలన్న కోరికను చిరాగ్ ఇదివరకే బయటపెట్టారు. 2030లో జరిగే ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా తానే ఉంటానని కూడా ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే అంత దూరం వరకు ఆయన వేచి ఉండే పరిస్థితులు కనిపించడం లేదని తాజా పరిణామాలు సూచిస్తున్నాయి.

చిరాగ్ ఎదుగుదల లాభమా, నష్టమా?

బీహార్ రాజకీయాలలో చిరాగ్ చురుకైన పాత్ర పోషిస్తే అది ఎన్‌డీఏకి లాభదాయకమా లేక నష్టదాయకమా అన్న చర్చ కూడా రాజకీయ వర్గాలలో జరుగుతున్నది. పోస్టర్ల ఘటన చిరాగ్ వ్యూహమేనని బీహార్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు వికాస్ కుమార్ అభిప్రాయపడ్డారు. దీని వెనుక బీజేపీ హస్తం ఉండక పోవచ్చునని, బీహార్‌లో కులాలకు సంబంధించి ఎటువంటి సాహసాలు చేసేందుకు బీజేపీ ప్రస్తుతం సిద్ధంగా లేదని ఆయన తెలిపారు. చిరాగ్‌ని ప్రోత్సహించడం ద్వారా ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సారథ్యంలోని జేడీయూకి హాని చేయాలని బీజేపీ కోరుకోదని, అసెంబ్లీ ఎన్నికలు ముగిసేవరకు నితీశ్‌కి మనస్తాపం కలిగించే నిర్ణయాలేవీ బీజేపీ తీసుకోదని ఆయన అంచనా వేశారు. జేడీయూని మరింత బలహీనపరచడం వల్ల బీజేపీకి ప్రస్తుతానికి ఒరిగే లాభం కూడా ఏమీ లేదని ఆయన అన్నారు. బీహార్ రాజకీయాలలో తన శక్తిని పెంచుకోవడానికి చిరాగ్ ప్రయత్నించే అవకాశం ఉందని ఆయన అన్నారు. జేడీయూకి ఎన్ని సీట్లు కేటాయిస్తే తన పార్టీకి కూడా అన్ని సీట్లు కేటాయించాలని చిరాగ్ డిమాండ్ చేయవచ్చని, ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలన్నది ఆయన ఆలోచనని కుమార్ చెప్పారు. వినవస్తున్న వార్తలను బట్టి చూస్తే 50–60 సీట్లు తమకు కేటాయించాలని చిరాగ్ కోరుతున్నట్లు తెలుస్తున్నది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అంశాన్ని ప్రస్తావిస్తూ తనకు కేంద్రం కన్నా బీహార్ రాజకీయాలపైనే ఎక్కువ ఆసక్తని చిరాగ్ వెల్లడించడాన్ని రానున్న రోజుల్లో ఆయన పాత్ర ఎలా ఉండనున్నదో స్పష్టంగా సూచిస్తున్నది.

పోస్టర్ల వెనుక బీజేపీ?

ఎన్‌డీఏ అంతా బాగుందని చెప్పలేమని మరో సీనియర్ జర్నలిస్టు పుష్యమిత్ర అభిప్రాయ పడ్డారు. చిరాగ్ పోస్టర్ల ఘటనలో బీజేపీ ప్రమేయం ఉండి ఉంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఎన్‌డీఏలో అతి పెద్ద భాగస్వామ్య పక్షమైన బీజేపీకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఆశ ఎప్పటినుంచో ఉందని, బీజేపీ అభ్యర్థే ముఖ్యమంత్రి కావాలని బీజేపీ ఆశిస్తోందని ఆయన తెలిపారు. చిరాగ్ మద్దతుదారులు ముఖ్యమంత్రి పదవి కోరుతున్నారని, బీజేపీకి అత్యంత సన్నిహితుడని ప్రతిఒక్కరూ భావించే చిరాగ్ పాశ్వాన్ బీజేపీ అనుమతి లేకుండా ఆ పని చేస్తారని ఆలోచించలేమని ఆయన చెప్పారు. ఎన్‌డీఏ కూటమిలోని జితన్ రాం మాంఝి, ఉపేంద్ర కుష్వాహా బలహీనంగా ఉన్నందున చిరాగ్ ద్వారా బీజేపీ ఈ నాటకం ఆడించి ఉండవచ్చని పుష్యమిత్ర అభిప్రాయపడ్డారు.

స్టార్ షిప్ ప్రయోగం మూడోసారి విఫలం

టెక్సాస్, మే 28: ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ తయారు చేసిన స్టార్ షిప్ రాకెట్ మరోసారి పేలిపోయింది. టెక్సాస్‌లోని స్పేస్ ఎక్స్ ప్రయోగ కేంద్రం నుంచి ప్రయోగించిన ఈ రాకెట్ ఇలా గాల్లోనే పేలిపోవడం ఇది మూడోసారి. వరుస పేలుళ్ల తర్వాత స్పేస్ ఎక్స్ మంగళవారం సాయంత్రం తన మెగా రాకెట్ స్టార్‌షిప్‌ను మళ్లీ ప్రయోగించింది. కానీ అంతరిక్ష నౌక అదుపుతప్పి పడిపోవడంతో ప్రధాన లక్ష్యాలను చేరుకోలేక పోయింది. సుదూర అంతరిక్ష ప్రయోగాల కోసం చేపట్టిన ఈ స్టార్‌షిప్ ప్రయోగం మరోసారి విఫలమైంది. కాగా, ప్రయోగ వైఫల్యంపై తమ బృందాలు డాటాను సమీక్షిస్తాయని, లోపం ఎక్కడ జరిగిందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తాయని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,11.00,6.00,9.45
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ-కాచిగూడ 8.00,11.00,2.15,6.00,9.15

దేవి-ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30AM | సంధ్య 35-ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00 AM,11.00,2.15,6.00,9.15 PM

అర్జున్ 70-కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30,9.30
విశ్వనాథ్ 70-కూకట్‌పల్లి 8.00,11.30,2.45,6.45,10.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45,11.30,2.45,6.30,9.45
SVC ఈశ్వర్ 70-అత్తాపూర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి 70-కాచిగూడ 8.00 AM, 11.30 AM
అంజలి 70ఎంఎం-సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
నర్తకి 70ఎంఎం-అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సాయిరంగ 70ఎంఎం-మియాపూర్
బిఆర్ హైటెక్-మాదాపూర్ 8.00AM
భుజంగ 70-జీడిమెట్ల 8.00,11.00,2.00,6.00,9.00
సంధ్య 70-ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.15,6.00,9.15
రాజధాని డీలక్స్ -దిల్‌సుఖ్‌నగర్
సుష్మ 70ఎంఎం-వనస్థలిపురం 7.30,11.00,2.15,6.00,9.15
శ్రీరాములు - మూసాపేట్ 8.00,11.30,2.45,6.30,9.45
విజేత 70ఎంఎం-బోరబండ 8.00,11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 35ఎంఎం-అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
శ్రీలక్ష్మి ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 8.00,11.00,6.00 PM
ఏషియన్ స్పష్ణ 70ఎంఎం-కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 8.00,11.15,2.45,6.15,9.15
అలంకార్-లంగర్‌హౌస్ 8.00AM
శ్రీసాయిరాం-మల్కాజ్‌గిరి 8.00AM
రాజ్యలక్ష్మి-ఉప్పల్ 8.00AM
శ్రీకృష్ణ 70 ఎ/సి- ఉప్పల్ 8.00,11.15,2.30,6.15,9.30
వైజయంతి-నాచారం 8.00AM
సాయిపూజ 70-సూరారం 11.15,2.15,6.15,9.15
తాక్కూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్
రంగ 70ఎంఎం ఎ/సి-జీడిమెట్ల
గోకుల్ఎ/సి-ఎర్రగడ్డ 8.00AM
మహాలక్ష్మి 70-కొత్తపేట
ఏషియన్ జ్యోతి -ఆర్.సి.పురం 8.00,11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్
లక్ష్మి - 70ఎంఎం-శంషాబాద్
గణేష్-శంషాబాద్ 8.00AM
శ్రీరమణ 35- అంబర్‌పేట్
విఎల్ఎస్ శ్రీదేవి -చిలకలగూడ 8.00AM
విమల్ ఎ/సి - బాలానగర్
ముకుంద్ - మేడ్చల్ 8.00AM

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.25 AM 8.00 PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 7.25 PM
PVR సెంట్రల్‌మాల్-పంజాగుట్ట 11.00AM,10.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,7.20 PM
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 11.00,7.30 తమకీ:4.35
PVR గలేరియా - పంజాగుట్ట 2.05,10.20PM
PVR ఏవిఆర్ - ఎర్రమంజిల్ 11.05 AM,7.50 PM
PVR సివిఆర్ - మూసారంబాగ్ 11.10 AM,7.50 PM
PVR సెన్సేషన్ ప్లైమ్ - గచ్చిబౌలి 11.15 AM,7.40 PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.00AM,10.50PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.00AM,11.00PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 5.00,10.50PM
లులు మాల్ - కూకట్‌పల్లి 12.00, 7.45 PM
CCPL - మల్కాజ్‌గిరి 12.00, తమకీ:7.45
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 5.25, 11.00 PM
మంత్రామాల్ - అత్తాపూర్ 5.45, 11.20 PM
సుధ - శాలిబండ 2.15, 7.50 PM
జిఎన్ఆర్ - కొంపల్లి 1.35,11.10 తమకీ: 8.00
బజాక్ - బంజారాహిల్స్ 11.00AM, 7.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.50AM,10.40PM
ఎంఎంఆర్ - కాచిగూడ 10.50AM,7.50PM
సత్యవెన్నెస్ మాల్ - కూకట్‌పల్లి 2.15,10.40 PM
అశోక ఎ/సి - వైజంక్షన్ 4.50, 10.30 PM
ఎఎంఆర్ - మౌలాలి 11.00,4.15 తమకీ: 10.00
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.25,10.50, తమకీ: 4.05
ఎఎంబి - గచ్చిబౌలి 10.20,10.35 తమకీ: 3.10
మిరజ్ సినిమాస్-దిల్‌సుఖ్‌నగర్ 11.00AM,7.30PM
మిరజ్ సినిమాస్- బిడిఎల్ 11.00AM,7.30PM
మిరజ్ సినిమాస్-చందానగర్ 11.00AM,7.30PM
రాఘవేంద్ర-మల్కాజ్‌గిరి 10.30,4.45
లక్ష్మీనరసింహ-మియాపూర్ 10.30,4.45
ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.00AM,9.00,9.30,12.45, 4.00,7.15,10.30 PM
ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 9.30,12.45,4.00,7.15,10.30
ఎంక్యూబ్ - అత్తాపూర్
సినీ స్క్వేర్ - ఉప్పల్
ఎం.జె.ఆర్ - నారపల్లి
ఎఎంఆర్ - మౌలాలి
జిపిఆర్ - కూకట్‌పల్లి
ఏషియన్‌రాధిక - కాప్రా
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
షా కాంప్లెక్స్ - చింతల్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
జెపి ఎ/సి - చందానగర్

GLOBAL CINEMAS LLP RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC శ్రీలక్ష్మీ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.30,6.15,9.30
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.30,9.30
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
SVC శివశక్తి 70 ఎంఎంఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీ సాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
మల్లిఖార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.45,11.35,2.25.5.158.05,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.00,1.10,7.50,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 10.10,1.20,4.40,7.40,10.50
PVR గలేరియా - పంజాగుట్ట 10.40,1.50,5.00,7.20.10.30
PVR ఏవిఆర్ - ఎర్రమంజిల్ 11.15,2.25,4.40,7.50,11.00
PVR సివిఆర్ - మూసారంబాగ్ 10.40,1.50,4.55,7.30,10.40
PVR ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి 10.35,4.30,7.40,10.50
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.15,2.25,4.40,7.50,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.15,1.30,4.40,7.50,11.00
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.25,1.35,7.30,10.40
లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10
CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10
సుధ - శాలిబండ 11.30,2.40,5.35,8.00,11.10
జిఎన్ఆర్ - కొంపల్లి 10.30,1.40,4.50,8.00,9.3,11.10
బజాక్ - బంజారాహిల్స్ 10.10,1.20,4.30,7.40,10.50
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.20,4.30,7.40,10.50
ఎం.పి.మాల్ - కాచిగూడ 10.10,1.20,4.30,7.40,10.50
సత్యవెన్నెస్ మాల్ - కవాడీగూడ 10.10,1.20,4.30,7.40,10.50
అశోక ఎ/సి - వైజంక్షన్ 10.10,1.20,4.30,7.40,10.50
ఎఎంఆర్ - మౌలాలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.25,1.35,4.35,7.30,10.35
ఎఎంబి - గచ్చిబౌలి 10.30,1.15,4.45,7.35,10.40
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.20,4.20,7.30,10.40
మిరజ్ సినిమాస్ - బిడిఎల్ 10.20,1.30,7.30,10.40
మిరజ్ సినిమాస్ - చందానగర్ 10.20,1.30,7.30,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.50,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.10,7.50,11.00
ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 11.30,5.00,10.00
ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,2.30,8.00,10.30
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.30,1.35,4.35,7.30,10.35
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.35,4.35,7.30,10.40
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.20,1.35,4.35,7.30,10.35
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.15,1.15,4.30,7.30,10.30
ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.35,4.35,7.30,10.35
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.25,1.35,4.35,7.30,10.35
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.15,2.15,6.30,9.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.15,6.30,9.30
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30,1.35,4.20,7.45,10.50
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.00,6.00,9.15
టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,4.40,7.30,10.30
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.30,1.35,4.35,7.30,10.35
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.35,7.30,10.35
జెపి ఎ/సి - చందానగర్ 10.25,1.35,4.35,7.30,10.35

మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
తాక్కూరి కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐల్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి 70ఎంఎం-ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70-నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70ఎంఎం-మియాపూర్ 11.00,2.00,6.00,9.00
బిఆర్ హైటెక్ 70-మాదాపూర్ 11.30,2.30,6.00,9.15
రామకృష్ణ70ఎంఎం-అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
విఎల్ఎస్ శ్రీదేవి 70ఎంఎం-చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 11.30,2.45,6.30,9.45
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.45,6.00,9.15
లక్ష్మి కళామందిర్ - ఆల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఏషియన్ స్పష్ణ 70ఎంఎం-కాటేదాన్ 11.30,2.15,6.30,9.30
అలంకార్ 70 ఎంఎం ఎ/సి-లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70ఎంఎం-తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గణేష్ 70ఎంఎం-శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70ఎంఎం-మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70ఎంఎం-ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.45
సంతోష్ 70ఎంఎం-ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం-అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70ఎంఎం-గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

విమానంలోకి పావురాలు!

రెండుసార్లు ప్రయాణం ఆలస్యం

న్యూఢిల్లీ: పావురాల కారణంగా ఓ విమానం రెండుసార్లు నిలిపివేయాల్సి వచ్చింది. ఈ ఘటన మాడిసన్, విస్కాన్సిన్‌కు వెళ్తున్న డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఫ్లైట్–2348లో జరిగింది. కాసేపట్లో విమానం బయలుదేరుతుందనగా క్యాబిన్‌లో ఓ పావురాన్ని ప్రయాణికుడు గుర్తించాడు. వెంటనే విమానం సిబ్బందికి తెలిపాడు. దీంతో కొంతసేపు విమానాన్ని నిలిపివేశారు. గ్రౌండ్ సిబ్బంది వచ్చి, ఆ పావురాన్ని బయటకు పంపించారు. ఇక విమానం టేకాఫ్‌కు సిద్ధమవుతుండగా, మరో పావురం క్యాబిన్‌లో ఎగురుతూ కనిపించింది. దీంతో మరోసారి ఫ్లైట్‌ను వెనక్కి మళ్లించారు. వెంటనే విమానాన్ని నిలిపివేసిన సిబ్బంది రెండో పావురాన్ని కూడా బయటకు సురక్షితంగా తీసుకెళ్లారు. 56 నిమిషాల ఆలస్యం అనంతరం విమానం బయల్దేరింది.

మావోయిస్టు ప్రాబల్య జిల్లాల నుంచి బస్తర్ తొలగింపు

రాయ్‌పూర్: మావోయిస్టుల తిరుగుబాటుకు పర్యాయపదంగా మారిన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాను వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల జాబితా నుంచి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తొలగించింది. ఈ జాబితా నుంచి కొండగామ్‌ను కూడా తొలగించింది. ఈ రెండు జిల్లాల్లోనూ మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గినప్పటికీ, కట్టుదిట్టమైన నిఘా పెట్టడం అవసరమని, అభివృద్ధిపై దృష్టి సారించవలసి ఉందని తెలిపింది. బస్తర్ డివిజన్‌లోని సుక్మా, బీజాపూర్, నారాయణ్‌పూర్, కాంకేర్ జిల్లాలు ఇప్పటికీ వామపక్ష తీవ్రవాదం వల్ల అత్యధికంగా ప్రభావితమైన జిల్లాలుగానే కొనసాగుతున్నాయి. ఇటీవలే మావోయిస్టు ప్రధాన కార్యదర్శి బసవరాజు మరో 27 మంది భద్రతా దళాల ఎన్‌కౌంటర్లో మరణించిన సంగతి తెలిసిందే.

మళ్లీ గణపతి రంగ ప్రవేశం?

- బస్తర్‌లో జోరుగా సాగుతున్న ప్రచారం
- ఫిలిప్పీన్స్ నుంచి తిరిగొచ్చినట్టు వార్తలు

రాయపూర్, మే 28: ఈ నెల 21న ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన సీపీఐ(మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారని ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో బసవరాజు గురువు, మాజీ ప్రధాన కార్యదర్శి ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి దేశంలోకి తిరిగి వచ్చినట్లు బస్తర్‌లో జోరుగా వదంతులు చక్కర్లు కొడుతున్నాయి. 2018లో పక్కకు తప్పుకుని బసవరాజుకు బాధ్యతలు అప్పగించడానికి ముందు దాదాపు 15 ఏళ్ల పాటు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గణపతి ఉన్నారు. 'అనారోగ్యంతో బాధపడుతున్న గణపతి చికిత్స, విశ్రాంతి కోసం ఇన్నేళ్లు ఫిలిప్పీన్స్‌లో ఉన్నారు. ఎన్‌కౌంటర్‌లో బసవరాజు మరణించిన తర్వాత ఆయన దేశానికి తిరిగివచ్చారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీకి సలహాదారుగా గణపతి ఉన్నారు.70వ పడిలో ఉన్న ఆయన ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా మావోయిస్టులకు అధిపతిగా ఆయన తిరిగి బాధ్యతలు చేపట్టలేరు' అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. బస్తర్ డివిజన్‌లోని అడవుల నుంచి వినవస్తున్న సమాచారం ప్రకారం మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలను ఆంధ్రప్రదేశ్ లేదా తెలంగాణకు చెందిన సీనియర్ కమాండర్ చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బసవరాజు వారసుడి పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం లేదని, గుండెపోటుతో రామన్న మరణించిన తర్వాత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా రామచంద్రా రెడ్డి ఎప్పుడు బాధ్యతలు తీసుకున్నారో అధికారికంగా ప్రకటించ లేదని వర్గాలు తెలిపాయి. బసవరాజు స్థానంలో ఎవరు బాధ్యతలు చేపట్టినా ఆ వ్యక్తికి భూమ్మీద నూకలు కొద్దికాలమే ఉంటాయని, ఎన్‌కౌంటర్‌లో ఆ వ్యక్తిని భద్రతా దళాలు అంతం చేస్తాయని నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌కు చెందిన అధికారి ఒకరు టైమ్స్ ఆఫ్ ఇండియాకు చెప్పారు. బసవరాజు స్థానాన్ని భర్తీ చేసే నాయకుడు ఆ గ్రూపులో ఎవరూ లేరని, మిగిలి ఉన్న నాయకులకు రెండే దారులు ఉన్నాయని, లొంగిపోవడమో లేక ఎన్‌కౌంటర్‌లో చావడమో వారే తేల్చుకోవాలని బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ స్పష్టం చేశారు. బసవరాజు, గణపతి తర్వాత ఆ స్థానానికి సోను అలియాస్ మల్లోజుల వేణుగోపాల్, తెలంగాణకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ పేర్లు వినిపిస్తున్నాయి. జార్ఖండ్‌కు చెందిన మిషిర్ బెస్రా అలియాస్ భాస్కర్‌కి కూడా అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే మావోయిస్టు పార్టీలో తెలుగు వారి ప్రాబల్యం వల్ల ఇతరులకు నాయకత్వ బాధ్యతలు దక్కే అవకాశం లేదని ఓ అధికారి వ్యాఖ్యానించారు.

ఎన్నికలు నిర్వహించాలని డిమాండు చేస్తూ బుధవారం ఢాకాలో బీఎన్‌పీ ర్యాలీ

యూనస్‌పై ఒత్తిడి పెంచిన బీఎన్‌పీ

ఎన్నికలు జరపాలని భారీ ర్యాలీ

ఢాకా, మే 28: ముహమ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై మాజీ ప్రధాని ఖలీదా జియా నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషలిస్టు పార్టీ(బీఎన్‌పీ) ఒత్తిడి పెంచింది. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండు చేస్తూ వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు బుధవారం ఢాకాలో ప్రదర్శన నిర్వహించారు. డిసెంబర్ కల్లా జాతీయ ఎన్నికలు జరగాలని, వెంటనే ఇందుకు సన్నాహాలు ప్రారంభించాలని బీఎన్‌పీ తాత్కాలిక చైర్మన్ తారీఖ్ రెహ్మాన్ డిమాండు చేశారు. లండన్ నుంచి వర్చువల్‌గా ఆయన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. యూనస్ ఆశీస్సులతో కొత్తగా విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పడిన నేషనల్ సిటిజెన్ పార్టీకి వ్యతిరేకంగా తమ బలాన్ని ప్రదర్శిస్తూ వేలాది మంది విద్యార్థులు నేటి ర్యాలీలో పాల్గొన్నారు. ఇలా ఉండగా అధికారిక పర్యటన నిమిత్తం ప్రస్తుతం జపాన్‌లో ఉన్న యూనస్ బుధవారం ఎన్నికలపై తన వైఖరిని పునరుద్ఘాటించారు. సంస్కరణల అమలు తీరును బట్టి ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్యలో ఎన్నికలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

రాజ్యసభకు కమల్ హాసన్!

చెన్నై, మే 28: నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కానున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి ఆయన పార్టీ మద్దతు ఇవ్వడమే కాక, డీఎంకే తరపున ఆయన తమిళనాడులో ప్రచారం చేశారు. దాంతో ఆయన రాజ్యసభలో అడుగుపెట్టేందుకు డీఎంకే పూర్తి సహకారం అందించనుంది